# ఘనంగా

# అమెరికా తెలుగు సంఘం ఉత్సవాలు

ఫిలింనగర్, డిసెంబరు 30 (న్యూస్‌టుడే): అమెరికా తెలుగుసంఘం 'ఆటా' రెండేళ్ల కోసారి నిర్వహించే వేడుకలు ఈ ఏడాది కూడ ఘనంగా జరిగాయి. తాజ్‌కృష్ణలో ఆదివారం జరిగిన తృతీయ వేడుకల్లో ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. తెలుగువారికి అత్యున్నతమైన వారసత్వసంపదను పదికాలల పాటు పరిరక్షించడానికి కంకణం కట్టుకున్న 'ఆటా' సంస్థను ముఖ్యమంత్రి అభినందించారు. సామాజిక కార్యక్రమాలను చేపట్టడం ఇతర సంఘాలకు ఆదర్శవంతంగా నిలుస్తోందని అభివర్ణించారు. ప్రముఖ రచయిత సి.నారాయణరెడ్డి ఆటా ఆధ్వర్యంలో జరుగుతున్న దాతృత్వ కార్యక్రమాలను కొనియాడారు. ఆటా సంస్థ అధ్యక్షులు డాక్టర్ చంద్రారెడ్డి గవ్వ మాట్లాడుతూ మాతృదేశ రుణం తీర్చుకోవడానికి గ్రామాల దత్తత కార్యక్రమాన్ని చేపట్టి అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. యువత ప్రాధాన్యత నిస్తూ ఆటా సమ్మేళనం వచ్చే జులై 3నుంచి 5తేదీ వరకు అమెరికాలోని న్యూజెర్సీలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జానపద, సంగీత విభావరి, నృత్యకార్యక్రమాలు సభికులను అలరించాయి. అలేఖ్య చేసిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని నర్సింహరెడ్డి, అమెరికా తెలుగుసంఘం సాంస్కృతిక విభాగం ఛైర్మన్ రవి కొండబోలు, ఆటవేడుకల కార్యనిర్వాహణ కమిటీ అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, ఆటా అంతర్జాతీయ సమన్వయ కర్త డాక్టర్ హరనాథ్ పులిచర్ల పాల్గొన్నారు.

**Courtesy Eenadu.**